


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 208 | మంగళవారం 14 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05


# కొత్తగా మరో 62 అన్న క్యాంటీన్లు



- రాష్ట్రంలో 269కి పెరగనున్న క్యాంటీన్ల సంఖ్య
- 5న ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్న సీఎం

**అమరావతి**

కార్మికులు, కూలీలు, గ్రామీణులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో 207 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం... తాజాగా మరికొన్ని అన్న క్యాంటీన్లు అందుబాటు లోకి తీసుకొస్తోంది. రూ. 5లకే - మిగతా3లో



## పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

- నారీ శక్తి వందన్ సమ్మేళన్‌లో ప్రధాని కీలక వ్యాఖ్యలు
- మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దపు పెద్ద నిర్ణయం
- 2029లోగా అమలు చేయాలని లక్ష్యం
- అన్ని పార్టీల సహకారం అవసరమని మోదీ పిలుపు

### ప్రజల భద్రత, పర్యావరణంపై జాగ్రత్తల విషయంలో

# రాజీ పడొద్దు



- కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం భేటీ
- కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై సమీక్ష
- పరిశ్రమల ఏర్పాటులో వేగం అనుమతుల్లో సులభతరంపై చర్చ
- ఫైర్ సేఫ్టీ, పర్యావరణం, విద్యుత్, పర్యాటకం, విద్య, ఆరోగ్య రంగాల్లో అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- విద్యుత్ కనెక్షన్లను త్వరగా అందించాలి
- ఎంఎస్ఎంఈ రంగంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి

**అమరావతి**

పరిశ్రమలు ఏర్పాటులో జాప్యం జరగ్గకుండా ఇప్పటికే అమలు చేస్తున్న విధానాలను మరింత సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల తొలగింపునకు అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక ప్రగతికి మే నాటికి డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలు చేయాలని స్పష్టంచేశారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపు తీసుకురావాలన్నారు. అనుమతులకు లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కేంద్రం అమలు చేస్తున్న డి-రెగ్యులేషన్ ఫేజ్-2 కార్యక్రమంపై చర్చించేందుకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సీఎంతో సమావేశమయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం - మిగతా3లో

## మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు



- రాజకీయ లబ్ది కోసమే మోదీ సర్కార్ అలా చేస్తోంది
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కీలక బిల్లులను సభ ముందుకు తీసుకురానున్న కేంద్రం
- మహిళా రిజర్వేషన్ చట్టానికి తాము వ్యతిరేకం కాదన్న ఖర్గే
- నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైనదిగా అభివర్ణించిన సోనియా గాంధీ

### ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

# అమరావతి



- 'అమరావతి'కి అండగా నిలిచారు..
- ఏపీ రాజధాని చట్టబద్ధతకు ఆమోద ముద్ర వేశారు
- ఐదుకోట్ల ఆంధ్రుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేష్
- అమరావతి చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న రాష్ట్రపతి

**ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్ట బద్ధత కల్పిస్తూ పార్లమెంటు చేసిన చట్టానికి ఆమోద ముద్ర వేసినందుకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు రాష్ట్రపతి భవన్‌లో సోమవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. విభజనతో కోలుకోని విధంగా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని గుర్తించి.. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అమరావతిని రాజధానిగా నిర్ణయిస్తూ చట్టం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారికి ఆంధ్రజాతి - మిగతా3లో




## అమరావతిలో మరో కీలక ఘట్టం

- రేపు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ప్రారంభం
- రేపు కీలక ఘట్టానికి వేదిక కానున్న రాష్ట్రం
- రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- మేధా టవర్స్‌తో పాటు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు




## కాల్పుల విరమణ వేళ హర్మూజ్ దాటిన తొలి భారతీయ నౌక

- రేపటికల్లా ఎల్‌పీజీతో భారత్‌కు 'జగ్ విక్రమ్'
- 24 మంది సిబ్బందితో కూడిన జగ్ విక్రమ్ నౌక ఏప్రిల్ 11నే హర్మూజ్ జలసంధిని దాటిందని వెల్లడి
- ప్రస్తుతానికి గల్ఫ్‌లో 15 భారత నౌకలు
- వాటిని వీలైనంత త్వరగా హర్మూజ్ దాటిస్తాం: కేంద్రం



## మహిళా సీఎంగా అలాంటి సలహా ఇచ్చినందుకు సిగ్గుపడాలి

- మమతపై అమిత్ షా ఫైర్
- రాత్రి 7 తర్వాత ఇళ్ల బయటకు రావద్దన్నారు
- మహిళా సీఎంగా మహిళలకు ఇచ్చిన సలహాకు మమత సిగ్గుపడాలి
- బీజేపీ వస్తే, యువతులు అర్ధరాత్రి స్కూటర్‌పై తిరగొచ్చు
- బెంగాల్ ఎన్నికల ర్యాలీల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



## విజయ్ చాలా పెద్ద స్టార్ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం

- జనసేనాని విత్ జెన్‌జీ కార్యక్రమంలో విజయ్‌పై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- రాజకీయాల్లో రాణించడానికి విజయ్‌కు సలహా ఇస్తారా అని ప్రశ్న

## పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్స్ అమలుపై పిల్

- కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు
- దొంగఓట్లు అరికట్టేందుకు బయోమెట్రిక్స్ నమోదు చేయాలని సుప్రీంకోర్టులో పిల్
- ఎన్నికల నిర్వహణపై కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు



# ప్రజల భద్రత, పర్యావరణంపై జాగ్రత్తల విషయంలో రాజీ పడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పెంచడం అనుమతుల సులభతరం చేయడం అనవసరపు నిబంధనల సడలింపుపై చర్చించారు. కేంద్ర ప్రతిపాదనలను సీఎంకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ వివరించారు. రాష్ట్ర విధానాలను, ప్రణాళికలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో మొత్తం 7 శాఖల్లో 23 ప్రాధాన్యత అంశాలను పూర్తి చేశామన్నారు. ఇక ఫేజ్-2లో 28 ప్రాధాన్య అంశాలు నిర్దేశించుకున్నట్టు చెప్పారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యం చేరుకుంటామన్నారు. పరిశ్రమలకు అనుమతుల ప్రక్రియలో ఉన్న క్లిష్టతను తగ్గించి, వేగం పెంచాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలు తొలగింపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.



### వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలి

అనవసర వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, డబుల్ లైసెన్సింగ్ వంటి వాటిని పూర్తిగా తొలగించాలని సీఎం సూచించారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారాలకు జీవితకాల చెల్లుబాటు ఉండేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఫైర్ సేఫ్టీ అంశంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలమైన, సరళమైన నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సమయం కనీసం 40 శాతం వరకు తగ్గేలా కార్యాచరణను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.

పరిశ్రమలు, వ్యాపారాల కోసం ప్రస్తుతం 82 రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉందని ఆ సంఖ్యను 57కు తగ్గించాలని సూచించారు. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వంటి కీలక అనుమతులు 30 వరకు ఉన్న ప్రక్రియలను 18కు తగ్గించేలా చూడాలన్నారు. పారిశ్రామిక పార్కులు, క్లస్టర్లలో భూమి వినియోగాన్ని మరింత సులభతరం చేసి, పెట్టుబడిదారులకు వేగంగా భూమి కేటాయించే విధానాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా అన్ని అనుమతులను ఇవ్వాలనే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు.

ఫైర్ సేఫ్టీ, పర్యావరణం, విద్యుత్, పర్యాటకం, విద్య, ఆరోగ్య రంగాల్లో అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యుత్ కనెక్షన్లను త్వరగా అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. నిర్దిష్ట కాలానికి తనిఖీలు తగ్గించడం వంటి సంస్కరణలతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించే దిశగా పని చేయాలని సూచించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ అన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తే దరఖాస్తుదారులకు చాలా వరకు పని భారం తగ్గుతుందన్నారు.

### డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను అమలు చేస్తున్నారా

డి-రెగ్యులేషన్ విషయంలో కేంద్రం ప్రతిపాదించిన అంశాల కన్నా మెరుగ్గా ఏపీ పని చేస్తోందని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ సీఎం చంద్రబాబుతో అన్నారు. నిర్దిష్ట గడువులోగా ఏపీ ఫేజ్-2ను అమలు చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని చెప్పారు. పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారామని సీఎం వెల్లడించారు. అటవీ చట్టాలను వీలైనంత సరళీకరించాలంటూ కేంద్ర బృందానికి సూచించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను అమలు చేస్తున్నారా అని ముఖ్యమంత్రి స్టీల్ సెక్రటరీని అడిగారు. జూన్ నెల నుంచి ఆ పని మీద ఉంటామని పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ, ఏఐ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను ఇప్పటికే తాము వినియోగిస్తున్నామని పౌండ్రిక్‌కు సీఎం వివరించారు.

# అమరావతిలో మరో కీలక ఘట్టం

ప్రపంచ క్వాంటం డే పురస్కరించుకుని దేశ చరిత్రలో ఓ కీలక ఘట్టానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కానుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా రేపు(ఏప్రిల్ 14)వ తేదీన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, మేధా టవర్స్?లో రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్?ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అమరావతి కేంద్రంగా ఆవిష్కృతం అవుతున్న క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీతో టెక్ శకంలో నూతన అధ్యాయానికి నాంది పడనుంది. విజన్ నుంచి క్యూబిట్స్ వరకు ఆంధ్రప్రదేశ్ భారత్ క్వాంటమ్ భవిష్యత్తును నిర్మిస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ క్వాంటమ్ దినోత్సవం సందర్భంగా రేపు (ఏప్రిల్ 14)న ముఖ్యమంత్రి చంద్రబాబు ూ=వీ యూనివర్సిటీలో దేశంలోనే తొలి స్వదేశీ, ఓపెన్ యాక్సెస్ క్వాంటమ్ కంప్యూటర్లు --చూఏఖిత్తీఖజుఖఱ 1ూ ు 1ు --ను ప్రారంభించనున్నారని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచ స్థాయి కేంద్రంగా అవతరించబోతోందని తెలిపారు. భవిష్యత్తు ఇక్కడే ఉందన్నారు. అమరావతిలో భారత్‌లో నిర్మితమై, భారతదేశానికి అందుబాటులో, ప్రపంచానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. క్వాంటమ్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వీడియోను లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం

మంగళవారం గన్నవరంలోని మేధా టవర్స్?తో పాటు రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు అవుతున్న 1ఎస్, 1 క్యూ పేరిట రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది. దేశీయంగా తయారైన ఈ క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీతో క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్?ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యం అమరావతి క్వాంటం వ్యాలీకి రానుంది.

మేధాటవర్స్‌లో క్యూబిటెక్ సంస్థ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్న ఈ క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ టెస్ట్ బెడ్‌లు క్వాంటం హార్డ్ వేర్ తయారీలో కీలకం కానున్నాయి. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే ఈ మినీ క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్?లు క్వాంటం ఉపకరణాలను పరీక్షించేలా తోడ్పాటు అందించనున్నాయి. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాలు తయారు చేసే కంపెనీలతో పాటు పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఉపయోగపడేలా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఓపెన్ యాక్సెస్ రిఫరెన్సు ఫెసిలిటీని ఏర్పాటు చేశారు.

దేశంలోనే తొలిసారిగా

అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఈ రెండు క్వాంటం రిఫరెన్సు




ఫెసిలిటీల్లోనూ పూర్తిగా స్వదేశంలో తయారైన ఉపకరణాలనే ఉపయోగించారు. మేధాటవర్స్?లో క్యూబిటెక్ సంస్థ 1 క్యూ పేరిట క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్?ను ఏర్పాటు చేసింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1 ఎస్ పేరిట సూపర్ కండక్టింగ్ టెక్నాలజీతో క్వాంటం టెస్ట్ బెడ్ ను నిర్మించారు. ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటులో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారం అందించాయి. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటైన ఈ టెస్ట్ బెడ్?ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్ ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరు కానున్నారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్ గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

### తయారీ రంగంలో ముందడుగు

అమరావతిలో అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుతో పాటు, రాబోయే రోజుల్లో పూర్తిస్థాయి క్వాంటమ్ కంప్యూటర్లను, విడిభాగాల్ని అక్కడే తయారుచేసి ఎగుమతి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. గత ఏడాది సెప్టెంబరు 9న హార్డ్‌వేర్ విడిభాగాల తయారీదారులతో ముఖ్యమంత్రి జరిపిన సమావేశంలో క్వాంటమ్ విడిభాగాల టెస్టింగ్, వ్యాలిడేషన్, బెంచ్‌మార్కింగ్, సర్టిఫికేషన్ కోసం రిఫరెన్స్ సదుపాయాలు కావాలని వారు కోరారు. అమరావతిలో రిఫరెన్స్ ఫెసిలిటీస్‌ను కల్పించాలన్న నిర్ణయం అప్పుడే జరిగింది. ఈ సదుపాయాలు రావడంతో అమరావతిలోనే క్వాంటమ్ పరికరాలు తయారుచేసేందుకు దేశంలోని పలు సంస్థలు ముందుకొచ్చే అవకాశం ఉంది. మన దేశంలో ప్రస్తుతం కొన్ని సంస్థలు క్వాంటమ్ విడిభాగాలు తయారుచేస్తున్నా, ప్రాసెసర్ల వంటివాటిని టెస్టింగ్ కోసం విదేశాలకు పంపాల్సి వస్తోంది. అమరావతి రిఫరెన్స్ ఫెసిలిటీస్‌తో క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీ రంగంలో భారత్ పెద్ద ముందడుగు వేయనుంది.

### క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకే కాకుండా

అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ కోసం తయారు చేసిన క్రయోజెనిక్స్, ప్రిసిషన్, ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్, క్వాంటమ్ గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ పరికరాలు, సదుపాయాలు కేవలం క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకే కాకుండా, రక్షణ, ఆరోగ్య, సెమీకండక్టర్ తయారీ వంటి రంగాలకూ ఉపయోగపడతా యని నిపుణులు చెబుతున్నారు. క్రయోజెనిక్ సిస్టమ్స్‌ను ఎంఆర్ఐ మెషీన్లు, స్పేస్ అప్లికేషన్లలో వినియోగిస్తారు. ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ డిఫెన్స్ సెన్సింగ్, రాడార్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌కు ఉపయోగపడుతుంది. క్వాంటమ్‌గ్రేడ్ ఫ్యాబ్రికేషన్ సదుపాయాలను సెమీకండక్టర్ల తయారీ, డీప్‌టెక్ ఇండస్ట్రియల్ అప్లికేషన్లలో వినియోగిస్తారు.

# కేబినెట్‌లో లీక్ వీరులు...

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. అదే 'కేబినెట్ అజెండా లీక్'. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడక ముందే బయటకు పొక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ అంశంపై మంత్రులకు ఆయన క్లాస్ పీకడమే కాకుండా, సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సాధారణంగా కేబినెట్ సమావేశం అంటే అత్యంత గోప్యంగా జరిగే ప్రక్రియ. అందులో చర్చించే అంశాలు, తీసుకోబోయే నిర్ణయాలు సమావేశం ముగిసిన తర్వాత మీడియాకు వెల్లడిస్తారు. కానీ, గత కొంతకాలంగా ఏపీలో కేబినెట్ భేటీ కంటే ముందే అజెండాలోని అంశాలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వంలోని అత్యున్నత నిర్ణాయక మండలి నిర్ణయాలు ఇలా వీధికెక్కడం ఏంటని సీఎం మంత్రులను సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్ని నిర్ణయాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గత చరిత్రను గుర్తు చేస్తూ మంత్రులను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ తీసుకున్న సంచలన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో కేబినెట్ అజెండా లీక్ అయినప్పుడు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడని ఎన్టీఆర్ ఏకంగా తన పూర్తి మంత్రిమండలిని రద్దు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఇకపై అజెండా లీక్ అయితే దానికి సంబంధిత శాఖా మంత్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. ప్రభుత్వ సమాచారం లీక్ అవ్వడం వెనుక రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి. తాము చేస్తున్న పనులు లేదా తీసుకోబోయే నిర్ణయాలను ముందే లీక్ చేయడం ద్వారా క్రెడిట్ కొట్టేయాలని కొందరు మంత్రులు లేదా వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం ఉంది. మంత్రుల కార్యాలయాల్లోని పీఎస్ లు లేదా ఇతర సిబ్బంది ద్వారా మీడియాకు సమాచారం చేరుతోందా? అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. భూముల కేటాయింపు లేదా కొత్త పథకాలకు సంబంధించిన నిర్ణయాలు ముందే లీక్ అయితే మార్కెట్ శక్తులు వాటిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కేబినెట్ గోప్యతను కాపాడలేకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న పట్టు సడలుతుందనే భావన ఏర్పడుతుంది. చంద్రబాబు కేవలం హెచ్చరికతోనే ఆగిపోకుండా, నిఘా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. "గతంలో లీకులు జరిగాయి.. ఇకపై అవి పునరావృతం కాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఉదంతాన్ని గుర్తు చేయడం ద్వారా, తాను కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోననే సంకేతాన్ని తన కేబినెట్ సహచరులకు పంపారు.

## ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి

-మొదటిపేజీ తరువాయి

తరఫున ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరావతి చరిత్ర--సంస్కతి--రాజధానిలో పూర్తయిన నిర్మాణాలు, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం నిర్మాణాలు పూర్తయితే అమరావతి రాజధాని ఎలా ఉంటుందో సూచించే ఊహాచిత్రాలు, పర్యావరణహిత నిర్మాణ విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఎంపీలతో కలిసి లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతి కి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీ, 2024 లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమరావతి పనులు పునః ప్రారంభించింది ప్రధాని నరేంద్ర మోదీ అని రాష్ట్రపతికి వివరించారు. రాజధాని ఏర్పాటు కోసం చంద్రబాబు గారి పిలుపుతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాల భూములు రైతులు త్యాగం చేశారని, గత పాలనలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు పెట్టినా, శాంతియుతంగా రాజధాని కోసం ఉద్యమించారని రాష్ట్రపతికి లోకేష్ వివరించారు. కోట్లాది ప్రజల కోరిక అయిన అమరావతి చట్టం తన హయాంలో రూపొందడం సంతోషంగా ఉందని, రైతులు రాష్ట్రంపై ప్రేమతో రాజధాని నిర్మాణం కోసం తమ భూమిని ఇచ్చారని రాష్ట్రపతి రైతుల త్యాగాలను కొనియాడారు. పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ఆయన దూరదష్టితో రాష్ట్రాన్ని, రాజధాని అద్భుతంగా అభివద్ధి చేస్తారని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి పథంలో పయనించాలని, రాజధాని పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.

## కొత్తగా మరో 62 అన్న క్యాంటీన్లు

-మొదటిపేజీ తరువాయి

పేదలకు కడుపునిండా నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తామని చెప్పిన సర్కార్... ఆ హామీని ఆచరణలో పెడుతోంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయగా 3 క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా 62 క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. రెండవ విడత అన్నక్యాంటీన్లను ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో ప్రారంభిస్తారు. ఈనెల 15వ తేదీన ప్రారంభించబోయే 62 క్యాంటీన్లతో ఈ సంఖ్య 269 కు పెరుగనుంది. రుచి, శుచితో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని పేదలకు ప్రభుత్వం అందిస్తోంది. క్యాంటీన్ల పున:ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా పేదలు 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఒక్కో అన్న క్యాంటీన్‌లో సగటున రోజుకు 1,013 మంది చేసే భోజనాలకు రూ.26,250 ఖర్చు అవుతోంది. 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. ఇందుకు రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతుండగా... సబ్సిడీ కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ.243 కోట్లు వెచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసే గ్రామీణ అన్న కాంటీన్ల సబ్సీడీకి ఏడాదికి రూ.58 కోట్లు వ్యయం అవ్వనుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు. .**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12.40 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి ఒంటిగంటకు ధరణికోటకు చేరుకుంటారు. 01.30 గంటలకు అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తారు. కార్యక్రమాన్ని ముగించుకుని 2.45 గంటలకు ఉండవల్లికి చేరుకుంటారు.

## రాజ్యసభ రేసు

## భారీగా పెరుగుతున్న ఆశావహులు

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా- బాధితుల చెంతకే సి ఎమ్ ఆర్ యాప్ చెక్కుల పంపిణీ!

**- ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా, సంక్షేమ పథకాలు**

**- మోపురి దేవాలయం చైర్మన్ ఓ.రమణారెడ్డి , కడప పార్లమెంట్ మాజీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ,**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13 పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తామెప్పుడూ ముందుంటామని మరోసారి నిరూపించారు. సోమవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , వారి ఆదేశాల మేరకు, పులివెందుల పట్టణంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే మోపురి దేవాలయం చైర్మన్ ఓ.రమణారెడ్డి , కడప పార్లమెంట్ మాజీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి లువెళ్లి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.1,65,484 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ప్రజల కష్టసమయంలో వారికి అండగా నిలవడం, అవసరమైన ఆర్థిక సహాయాన్ని వేగంగా అందించడం ప్రభుత్వం తీసుకుంటున్న బాధ్యతాయుతమైన చర్యలలో భాగమని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మోపురి దేవాలయం చైర్మన్ ఓ. రమణారెడ్డి , కడప పార్లమెంట్ మాజీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి లు మాట్లాడుతూప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు , గంగిరెడ్డి , తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , ముచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి , ఓ. శ్రీనివాసులు రెడ్డి , మల్లెల శీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే మా లక్ష్యం

**- పులివెందుల టి డి పి ఇంచార్జీ బీటెక్ రవి**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13

ముఖ్యంగా పులివెందుల, వేంపల్లె మరియు సింహాద్రిపురం పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉండి ఇల్లు లేని వారు ఎవరైనా ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున అందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించి, హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్లను మంజూరు చేయించాలనేది తెలుగుదేశం పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశమని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ఇంకా ఎంతమంది పెండింగ్‌లో ఉన్నారు, అనే విషయాలపై అధికారులతో చర్చించడం జరిగింది. మన నియోజకవర్గంలో భూమి లభ్యత ఎంత ఉంది అనే దానిపై కూడా ఆర్డిఓ , మున్సిపల్ కమిషనర్ మరియు ముగ్గురు ఎంఆర్ఓ లకు పది రోజుల క్రితమే ఒక కార్యాచరణను సిద్ధం చేయమని చెప్పాము. వేంపల్లె వంటి ప్రాంతాల్లో భూమి కొరత ఉన్నందున, సుమారు 15 నుండి 20 ఎకరాల భూమిని సేకరించి, అవసరమైతే ముఖ్యమంత్రి తో మాట్లాడి తగిన ధర చెల్లించి భూమి కొనుగోలు చేస్తాము. లేఅవుట్ వేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించడమే మా బాధ్యత. పులివెందుల నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదనేది మా లక్ష్యం. ఇక జగనన్న కాలనీల విషయానికొస్తే, ఎంపీ అవినాష్ రెడ్డి స్వయంగా మేము ఎక్స్ట్రా బిల్లులు ఇచ్చామని చెప్పారు. దానివల్ల కాంట్రాక్టర్లు ఎక్కువ డబ్బు తీసుకుని పని పూర్తి చేయకుండా వెళ్ళిపోయారు. దీనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రస్తుతం మరో సంస్థ ఈ పనులను పూర్తి చేయడానికి ముందుకు వచ్చింది. సుమారు 1500 నుండి 1800 ఇళ్లు పూర్తి కావాల్సి ఉంది, అవి వచ్చే ఆరు నెలల్లోగా పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరిగేలా చూస్తాము. గతంలో కొంతమంది దగ్గర బలవంతంగా 35,000 రూపాయలు కట్టించుకున్నారు. ఆ డబ్బు మున్సిపల్ కమిషనర్ జాయింట్ అకౌంట్‌లో ఉంది. ఎన్నికల ముందే నేను చెప్పాను, ఆ డబ్బు మీరు కట్టవద్దని. ముఖ్యమంత్రి తో మాట్లాడి, ఆ డబ్బును తిరిగి పేదలకు ఇప్పించే ప్రయత్నం చేస్తాము. అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

**- నేడు బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం.**

**- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13 పేదరికం నుంచి బయటపడాలంటే చదువు ఒక్కటే మార్గమని అంబేద్కర్ ఆసియా సాధనకు యువత కృషి చేయాలని,నేడు పులివెందుల పట్టణంలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమాన్ని నిర్వహిద్దామని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత అభివృద్ధి మలుపులో కీలకంగా వ్యవహరించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో వుండాల్సిన చట్టాలను, పౌరుల కు వుండాల్సిన హక్కుల పై తన మేధస్సుతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించా రన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న అంబేద్కర్ భారత దేశంలో దారుణమైన కుల వివక్షత పైన, ఇక్కడ జరుగుతున్న ప్రజల మధ్య దారుణమైన అసమానాథలపైన పరిస్కారమార్గాలకు పునాది వేశారన్నారు. ఆయన అడుగుజాధల్లో మనందరం వెళ్లాలాలన్నారు. ఆయన ఆశయాలకు, ఆదర్శలను తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి సమాజన్ని ఇచ్చే విధంగా మనంతా ఆయన ఆలోచన విధానాన్ని అధ్యయనం చేయాలని, అందుకు అనుగుణగా విద్యార్థి లోకం ముందుడాలన్నారు.

# ల్యాబోరేటరీ రికార్డుల పరిశీలన

**- సబ్ యూనిట్ ఆఫీసర్: సిద్దయ్య**





పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 13

పులివెందుల:నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్దయ్య సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని ల్యాబొరేటరీని తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు మరియు పరీక్షల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్‌లో జరుగుతున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల రికార్డులను తనిఖీ చేసి, రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్: బాలాజీ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రబలే అవకాశం ఉన్న డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని, జ్వర లక్షణాలతో వచ్చే రోగులకు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలని అని క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడిగా గంగాధర యాదవ్ నియామకం



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 13

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్ ఆర్ ఏ జె) సంస్థ వేముల మండల అధ్యక్షుడిగా చెల్లుబోయిన గంగాధర యాదవ్‌ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. సోమవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు చేశారు. జాతీయ అధ్యక్షుడు నన్నం నరసింహ రావు ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్ నియామక పత్రాన్ని గంగాధర యాదవ్‌కు అందజేశారు. గంగాధర యాదవ్ మాట్లాడుతూ, మండలంలో పేదలు, బలహీన వర్గాలపై జరిగే అన్యాయాలు, అక్రమాలపై రాజీ పడబోనని తెలిపారు. హక్కుల ఉల్లంఘనలు ఎక్కడ జరిగినా స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తానన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ పథకాల అమలు, భూముల సమస్యలపై అండగా ఉంటానన్నారు. హక్కులపై అవగాహన పెంచి, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా పని చేస్తానని చెప్పారు. అక్రమాలు, అవినీతి సహించబోమని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని గంగాధర యాదవ్ పేర్కొన్నారు.

## పరమేశ్వరునికి అభిషేకాలు పూజలు



పులివెందుల కదిలించే వార్త అర్బన్ ఏప్రిల్ 13


పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారు జామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భం గా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండో మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారూ!మహిళా సాధికారిత మాటలకే పరిమితమా?

**- డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అమలు చేయాలి.**

**- ఆడబిడ్డ నిధి పథకాన్ని వెంటనే అమలు చేయాలి.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 13

చంద్రబాబు ప్రభుత్వం మహిళా సాధికారికతను మాటల్లో తప్ప చేతల్లో చూపించడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళలకు 5 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేదని, దీనివలన మహిళలు మహారాణులుగా జీవించారని అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చాక దీనిని ఐదు లక్షల రూపాయల నుండి మూడు లక్ష రూపాయలకు తగ్గించిందని తులసి రెడ్డి గుర్తు చేశారు.2023 - 24 ఆర్థిక సంవత్సరంలో అది కూడా విడుదల చేయలేదు.తాము అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను మూడు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలు వరకు పెంచుతామని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో హామీ ఇచ్చాయి.సూపర్ సిక్స్ హామీలలో చేర్చాయి.డ్వాక్రా మహిళలు నమ్మి ఓట్లు వేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక హామీని పూర్తిగా విస్మరించింది. 2024 -25, 25 -26 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకం కింద ఒక పైసా కూడా డాక్రా సంఘాల ఖాతాలకు ప్రభుత్వం జమ చేయలేదు.డ్వాక్రా సంఘాల మహిళలు గ్రామీణ బ్యాంకులో 13 శాతం,మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీని చెల్లించాల్సి వస్తుంది. వడ్డీ భారంతో డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా చితికి పోతున్నారు.కాంగ్రెస్ హయాంలో మహారాణులుగా వెలిగిన డాక్రా మహిళలు కూటమి పాలనలో మహా రుణగ్రస్తులుగా తయారయ్యారని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన వడ్డీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### ఆడబిడ్డ నిధి.

కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి పథకం కింద 19 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో పేర్కొన్నాయి.సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ.రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 80 లక్షల మంది మహిళలు ఈ పథకం కింద అర్హులు.అధికారంలోకి వచ్చి 22 నెలలైనా ఇంతవరకు ఈ పథకం అమలు కాలేదు.ఒక్కొక్క ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు చొప్పున 22 నెలలకు 33 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఆడబిడ్డలను నమ్మించి మోసం చేయడం మన సంస్కృతికే విరుద్ధం.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వచ్చే మే ఒకటో తేదీ నుంచి ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయ్ భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ముఖద్వారం నిర్మాణం




సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 13

సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నిధులతో జగనన్న కాలనీ ముఖద్వారాన్ని నిర్మించడం జరిగింది. బలపనూరు గ్రామం లో వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎంపీ నిధులతో కాలనీ ముఖద్వారం అత్యంత సుందరంగా ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని , జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి, సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి రుణపడి ఉంటామని, వైకాపా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా, మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేసుకునేంతవరకు పార్టీ మనుగడ లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు.

# హామీలను నెరవేర్చలేక అర్ధరహిత ఆరోపణలు

**- నీచ రాజకీయాలకు కాపులను వినియోగించుకోవద్దు**

**- నిమ్మల రామానాయుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి**

**- రామానాయుడు వ్యాఖ్యలపై మండిపడ్డ పులివెందుల కాపు సంఘ నేతలు**

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అర్ధరహిత ఆరోపణలతో కూటమి ప్రభుత్వ నేతలు అబాసపాలవుతున్నారని, నీచ రాజకీయాలకు కాపులను వినియోగించుకోవడం సరికాదని, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేనిపక్షంలో నిరసనలతో ఆయన నోరు మూయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పులివెందుల కాపు సంఘ నేతలు కొంగనపల్లి మురళి, సోపాల వీర, బ్యాటరీ ప్రసాద్ లు పేర్కొన్నారు. సోమవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న రాజకీయ విధానాలపై మంత్రి నిమ్మల రామానాయుడు చేసిన విమర్శలపై కాపు సంఘం నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్ గురించి మాట్లాడే అర్హత రామానాయుడుకు లేదని, హత్యా రాజకీయాలను ప్రోత్సహించే సంస్కృతి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని, హత్య రాజకీయాలకు, వెన్నుపోటు రాజకీయాలకు పేటెంట్ హక్కులు కలిగిన పార్టీ, కుటుంబం నారా కుటుంబమేనని, రాజకీయంగా ఎదుర్కోలేక లేని పోనీ ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, పరిటాల హత్యాకేసు కేసులో జగన్ ప్రమేయం ఉందని తేలితే ఉరితీయాలని వైయస్సార్ అసెంబ్లీ సాక్షి గా చెప్పి కేసు సిబిఐ కి అప్పగించారని, వైయస్ కుటుంబం లో చిచ్చు పెట్టి జగన్ పై బురద చల్లే ప్రయత్నం లో భాగమే వివేకా హత్య కేసు లో అవినాష్ రెడ్డిని ఇరికించి అక్రమ కేసులు బనాయించడం జరిగిందని, మీ పార్టీ అధికారం లో ఉన్నా వైఎస్ అవినాష్ రెడ్డి



తప్పులేదనే సుప్రీమ్ కోర్టు తెలిపిందని,ఎన్ని కుయుక్తులు పన్నిన చివరకు న్యాయమే గెలుస్తుందని, జగన్ మోహన్ రెడ్డి కడిన ముత్యంలా బయటకు వచ్చారని,పులివెందుల అంటే ఒకప్పుడు కరుడుగట్టిన ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉండేది కానీ వైయస్సార్ కుటుంబం వలనే పులివెందులతో పాటు కడప జిల్లా లో ఫ్యాక్షన్ పూర్తిగా అంతమొందించడం జరిగిందని, వంగవీటి ని హత్య చేయించింది ఎవ్వరో ఈ రాష్ట్రం అంతా తెలుసు, ఆ మచ్చ పోవడానికి బలిజ కులం ఓట్లు పొందడానికే పవన్ కళ్యాణ్ తో జతకట్టారని, నిమ్మల రామానాయుడు ఎన్నికల ముందు నీకు 15 వేలు నీకు 15 వేలు అని చెప్పి ప్రజలను మోసం చేశావు ఇప్పుడు బయటకు వస్తే ప్రజలు చీపురు తో కొట్టే పరిస్థితి నెలకొన్నదని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇంకోసారి వైఎస్ జగన్ గురించి మాట్లాడి, బలిజ కులాన్ని నీచ రాజకీయాలకు ముడిపెడితే నీ ఇంటిని ముట్టడించి నిరసనలతో మీ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వైసిపి బలిజ సంఘం నేతలు కొంగనపల్లి విజయ్ కుమార్,తోటంశెట్టి హరి,బత్తిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మిరెడ్డి లక్ష్మీదేవి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13



పులివెందుల పట్టణం బై పాస్ రోడ్ లోని గుమ్మిరెడ్డి లక్ష్మీదేవి(77 సంవత్సరాలు) సోమవారం మరణించడం తో ఆమె కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి, కుమార్తె లు అపర్ణ, కవిత, నాగలక్ష్మి,కోడలు మమత, అల్లుడు గోపాల్, మనవడు విశ్వతేజ, మనవరాలు కౌశిక లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తో కలిసి మృతురాలి నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఎంతోమంది కార్నియా సమస్య కారణంగా చూపు కోల్పోయి ఈ ప్రపంచాన్ని చూడలేక అంధత్వం తో బాధపడుతూ కార్నియా ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని అలాంటి వారికోసం నేత్రదానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 కి సమాచారం ఇచ్చినట్లు అయితే



ఇంటి వద్దకే వచ్చి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి అంధత్వం తో బాధ పడుతున్న వారికి అమర్చి చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యం నేత్రదానం మాత్రమే అని కావున ప్రతి కుటుంబం నేత్రదానం పై అవగాహన కలిగి నేత్రదానం చేసి అందరహిత సమాజం కోసం ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# ఘనంగా నారీ శక్తివందన్ అధినియశీ దినోత్సవం.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 13

మహిళా స్వావలంబన కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నారీ శక్తివందన అధినీయం దినోత్సవం నేడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు .మహిళలకు చట్టసభలలో ముఖ్యంగా పార్లమెంటులో తగిన ప్రాతినిధ్యం కొరకు జరిగే పోరాటానికి మద్దతుగా నేడు కళాశాలలో మహిళా సాధికార సమితి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగాయి. దేనికి మహిళా సాధికార సమితి కన్వీనర్ డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర ముఖ్య అతిథిగా, వైస్ ప్రిన్సిపల్ ఎస్ సతీష్ గౌరవ అతిథిగా, కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్ వక్తగా పాల్గొన్నారు .శ్రీ శక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో వ్యాసరచన పోటీలు, వక్తృతపు పోటీలు మరియు ప్రసంగాలు కొనసాగినాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్య ఏ ఇంటిలో అయితే విరాజిల్లుతుందో ఆ ఇల్లు అన్ని రకాలుగా ముఖ్యంగా ఆర్థికంగా ,సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతుంది కావున మహిళలు చదువుకు ప్రాముఖ్యతను ఇ వ్వాలని కోరాడు. ఈరోజు స్వాతంత్రోద్యమంలో మహిళలు ప్రాధాన్యత సంపాదించడానికి గాని లేదా స్వతంత్ర భారతదేశంలో అనేకమంది మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండడానికి ప్రధాన కారణం వారి యొక్క విద్య యని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియచెప్పాడు .ముఖ్య వక్తగా మాట్లాడిన బాలకొండ గంగాధర్ పురుషుల యొక్క చదువు వారి వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగపడితే, మహిళల చదువు వారి కుటుంబానికి ,సంతతికి, తరతరాల వెలుగుకు కారణమవుతుందని తెలియజేపాడు .ఈరోజు మహిళలు చదువు ద్వారానే పురుషులకు ఏమాత్రం



తీసుకొని విధంగా రాజకీయాలలో, విద్యారంగంలో, క్రీడారంగంలో, సాంస్కృతి సాహిత్య రంగంలో ఎంతో ఉన్నతిని సాధిస్తున్నారని తెలియజేశాడు .సభ అధ్యక్షురాలు నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ మహిళ చదువుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని అందుకని ప్రతి ఒక్కరూ చదువు పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ నెంబర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ నేడు మహిళలు ఎన్నో అవహేళనలకు, అవమానాలకు గురవుతున్నారని వీటిని అధిగమించడానికి విద్య ఎంత దోహదపడుతుందని తన ప్రసంగములో పేర్కొంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ కూడా మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల గ్రంధాలయ శాఖ అధిపతి డాక్టర్ పి. మాధవరావు ,తేజేంద్ర. తదితరులు పాల్గొనగా విద్యార్థులు ఉత్సాహంగా ఇందులో భాగస్వాములైనారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా 78 వ కళాశాల వార్షికోత్సవ వేడుకల నిర్వహణ

**- ప్రధానాచార్యుల కార్యాలయం,**

**- ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయంప్రతిపత్తి)**

కడప ఏప్రిల్ 13 కదిలించే వార్త

కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)(ఆర్ట్స్ కళాశాల)లో కళాశాల 78 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.ఎం.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు కళాశాలలో బాగా చదివి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. అందుకు తగినట్లుగా అధ్యాపకులు వివిధ రకాల నైపుణ్యాలను అంశాలను బోధిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మొదటగా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎం రవి కుమార్ కళాశాల నివేదికను సమర్పించారు. గౌరవఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రణాళికా సంఘం సభ్యులు మానస చిన్నపరెడ్డి , పోతుల వెంకట్రామిరెడ్డి, సర్వశిక్షా అభియాన్ శాఖ లోని ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గురివిరెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల గతంలో ఎంతోమంది ఉన్నతాధికారులను, కలెక్టర్లను, అధ్యాపకులను, కళాకారులను తయారు చేసిన ఘనత పొందిందని అన్నారు. ఈ కళాశాలలో చదువుకోవడం తమ అదృష్టమని పూర్వ విద్యార్థులైన అతిథులు కళాశాల పూర్వ విద్యార్థులు కొనియాడారు. తాను కళాశాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని ప్రిన్సిపాల్ అతిథులు ప్రకటించారు. కళాశాల ఉప




ప్రధానాచార్యులు డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నాయకత్వంలో అధ్యాపకుల సహకారంతో విద్యార్థినీ,విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు. కళాశాల పరిపాలనాధికారి డాక్టర్ రమణ రావు ప్రసంగిస్తూ కళాశాల ఎంతో ప్రఖ్యాతి,ఘనతలు కలిగినదని, ఈ కళాశాలలో పనిచేయడం తమ అదృష్టమని అన్నారు. ప్రధానవక్తల ప్రసంగం ముగిసిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలలో తమ ప్రతిభ పాటవాలను చూపారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డైమండ్ డెకాయిట్ మూవీని ఆదరించండి

కడప ఏప్రిల్ 13 కదిలించే వార్తడైమండ్ డికాయిట్ మూవీని ఆదరించాలని హీరో, నిర్మాత అయిన పార్థ గోపాల్ ప్రేక్షకులను కోరారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సక్సెస్ మీట్ లో కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సామాన్యుడు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని డైమండ్ అకాయిట్ మూవీ ద్వారా మరోసారి రుజువు అయిందని వారు తెలిపారు. ఈ మూవీ యొక్క టైటిల్ పేరు నుంచే అనేక ప్రాబ్లమ్స్ ఎదుర్కొన్నామని లో బడ్జెట్లో కొత్త ఆర్టిస్టులతో కడప జిల్లాలోని 60 లొకేషన్ లో 45 రోజుల్లో ఈ సినిమాను పూర్తి చేశామని, వీటికి ఎన్నో లోటుపాట్లు ఎదుర్కొన్నామన్నారు. ఈ సినిమా ను ఏప్రిల్ 10న సొంతంగా విడుదల చేస్తే 3.5 రేటింగ్ తో బంపర్ హిట్టు సాధించిందని వారు తెలిపారు. ఈ సినిమా హీరో, ప్రొడ్యూసర్, డైరెక్టర్ ,రచయిత, అందరూ కడప జిల్లా వాసులు కావడం ఇంత పెద్ద సక్సెస్ సాధిస్తుందని మేము అనుకోలేదని, దేవుని దయవలన ప్రజల ఆశీర్వాదం వలన ఈ సినిమా ఇంత విజయం సాధించిందని వారు తెలిపారు. ఇప్పటికే 60 థియేటర్లో రాష్ట్రమంతా ఆడుతుందని ప్రజలందరూ ఈ సినిమాను చూసి మమ్మల్ని ఆదరించాలని వారు తెలిపారు. మీ ఆదరణ భవిష్యత్తులో వచ్చే కళాకారులకు మెండైన దీవెనలు ఉంటాయని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో డైరెక్టర్ సుయాజ్ యాదవ్, రైటర్ సాయిరాజ్, ఆయుబ్ ఖాన్, హర్ష ,ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జలియన్వాలాబాగ్ ఉదంతం భారత భూమి మర్చిపోలేని దురాగతం.

**- భారత స్వాతంత్ర చరిత్రలో అత్యంత దురదృష్టమైన రోజు.**

**- పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ రవి శంకర్.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 13 భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయ మైన సంఘటనగా జలియన్వా లాబాగ్ ఉదంతం నిలిచిపోయిందని పులివెందుల నియో జకవర్గ జనసేన నాయకుడు డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు. పంజాబీలకు అత్యంత ముఖ్యమైన వైశాఖీ ఉత్సవం సందర్భం గా వేలాదిమంది 1919 ఏప్రిల్ 13న జలియన్వా లాబాగ్ చేరుకున్నారు. బ్రిటిష్ సైని కులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమా వేశమైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణారహితంగా కాల్పులు జరిపారని,ఈ కాల్పులు 10 నిమిషాల పాటు జరిగాయని,1650 రౌండ్లు కాల్పులు జరిపారని,అప్పటి ఆంగ్లేయుల లెక్కల ప్రకా రం 379 మంది మరణించారని, ఇతర కారణాల ప్రకారం అక్కడ 1000 మందికి పైగా మరణించారని , 2000 మందికి పైగా గాయపడ్డారని చరిత్ర తెలియజేస్తుంది . భారత స్వాతంత్ర సంగ్రామము జలియన్వాలాబాగ్ ఊచకోత కోసిన రోజు నుండి స్వాతంత్ర ఉద్యమం లో కీలక మలుపు తిరగడం ,ఆ సంఘటనలో చనిపోయిన అమరవీరులను స్మరించుకుంటు స్వాతంత్ర పోరాట త్యాగానికి చిహ్నం గా 1961లో స్తూపం నిర్మించారాని డా దాసరి రవిశంకర్ తెలిపారు.

## ట్రిబుల్ ఐటీ అధ్యాపకులకు అదనపు బాధ్యతలు.

**- డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్13ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ స్టోర్ పర్చేస్ కోఆర్డినేటర్ గా మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న యూ . వెంకటేష్ ని, క్యాంపస్ మెయింటినెన్స్ కోఆర్డినేటర్ గా ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న బాల ఓబయ్య ని, సివిల్ వర్క్ కోఆర్డినేటర్ గా సివిల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న శరవణ కుమార్ ని, ఐటి ఇన్ఫ్రా కోఆర్డినేటర్ మరియు అసోసియేట్ కోఆర్డినేటర్లుగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ మరియు నాగరాజు నాయక్ లను, గెస్ట్ హౌస్ ఇన్చార్జిగా ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న భాస్కరయ్య ని నియమించడం జరిగినది. సదరు అధ్యాపకులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆర్డర్లు జారీ చేసినట్లు క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా మరియు పరిపాలనాధికారి డాక్టర్ పి రవికుమార్ తెలిపారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు సభా తీర్మానం.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 13 శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించిన ట్రస్ట్ బోర్డు సభ్యులు సోమవారం సమావేశమై,10.05.2026 నుండి12.05.2026 వ తేదీ వరకు నిర్వహించు హనుమజ్జయంతి ఉత్సవములకు సంబంధించి చేయవలసిన వివిధ ఏర్పాట్లు, దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి బకాయిల వసూలు చేయుట, ఎద్దుల కొండ క్రింద దేవస్థానం సంబంధించిన భూమి సర్వే చేయించి, దేవస్థానమునకు వెళ్ళు మార్గము ప్రక్కన అదేవిధంగా మెట్ల మార్గమున పక్కన గల స్థలమునందు కంపచెట్లు తొలగించి చదును చేసి పార్కు, గార్డెన్ మెయింటినెన్స్ కింద చెట్లు నాటి, ఫినిషింగ్ ఏర్పాటు చేయుటకు, దేవస్థానం పేరున బోర్డులు ఏర్పాటు చేయుటకు సంబంధించివిషయములు చర్చించి తీర్మానములు చేయడం జరిగినది. ఈ సమావేశం నందు దేవస్థానం చైర్మన్ పివి. రమణ, దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్, సభ్యులు అద్దంకి రామయ్య, జ్యోతి, వరలక్ష్మి, కోనేటి రాజమ్మ, మారుతి ప్రసన్న పాల్గొన్నారు.

## గంగరాజు పై చర్యలు తీసుకోండి

**- పులివెందులలో ఇంత దౌర్జనమా...**

**- బాధితుడు తాళ్లపల్లె ఉదయ్ భాస్కర్ రెడ్డి**



కడప ఏప్రిల్ 13 కదిలించే వార్త

దౌర్జన్యంగా తమకు సంబంధించిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్న గంగరాజు పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవని తమకు న్యాయం చేయాలని సీఐ శ్రీరాం కు ఆర్డీవో కు తాళ్లపల్లి ఉదయ్ భాస్కర్ రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతొండూరు మండలము తొండూరు గ్రామ కాపురస్తులైన తాళ్లపల్లె గంగిరెడ్డి కుమారుడుతాళ్ళపల్లె ఉదయ భాస్కర్ రెడ్డి తనుపులివెందుల మండల పరిధిలోని మునిసిపాలిటి వెనుక వైపు వుండే 459/1 సర్వే నెంబరునందు గల య0.19సెంట్లు, 459/2 య 0.62 సెంట్లు ఈ భూములకు సంబంధించిన సర్వే నెంబరు లో నా భూమిలో తాడిమర్రి గంగరాజు తండ్రి తాడిమర్రి చిన్న సుబ్బరాయుడు ఇతను నా భూమిలో దౌర్జన్యంగా గుణాది వేయుచున్నాడు. ఆయనకు తను అడ్డు చెప్పితే నీ చేతనైనేదిచేసుకోపో అని అంటున్నాడు. తను గత పులివెందుల సీఐ దగ్గరికి వెళ్లి ఫిర్యాదుచేయడానికి వెళ్లితే అతను ఫిర్యాదు తీసుకోవడము లేదన్నారు. ఎందుకంటే సివిల్ కు సంబంధించినదికాబట్టి మీరు కోర్టుకు వెళ్లండి అని చెబుతున్నారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ వుండి గుణాది వేస్తే సివిల్ఎలా అవుతుంది. కావున ఇతను గుణాది వేసేటప్పుడు ఫిర్యాదు చేసినాము. మరలా సగము వరకుఅయినప్పుడు ఫిర్యాదు చేసినాను. ఇప్పుడు మరలా గుణాదులు వేసేటప్పుడు ప్రస్తుతం సి.ఐ గుణాదులుకట్టవద్దు అని చెప్పినారు. ఇరువురు కోర్టుకు వెళ్లండి అని చెప్పినారు. ఆయన మాట కూడా వినకుండాఇప్పుడు మరలా కడుతున్నారు. పులివెందులలో ఇంత దౌర్జన్య మాని కాబట్టి హైకోర్టులో వీరందరి మీద కేసు వేసినాను. కాబట్టి అంత వరకు ఆపమని కోరుతున్నాను. అయినప్పటికి ఇప్పుడు గంగరాజు అనే వ్యక్తి ఆ స్థలంలో ఇండ్లు కడుతున్నాడు. గంగరాజు ఎస్సీ మనీ ఎస్సీ ఎస్టీ కేసు పెడతామని భయపడుతూ దౌర్జన్యంగా కట్టడం జరుగుతుందన్నారు. కాబట్టి వారి మీద చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయుదరని కోరుతున్నానన్నారు.

# మావిగాన్ పేరుతో జగన్ నాటకం

**- టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి విమర్శ**

కడప ఏప్రిల్ 13 కదిలించే వార్త మావిగాన్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాటకమాడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి విమర్శించారు. సోమవారం అక్కాయపల్లెలోనే టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి చట్టబద్ధత ఓర్వలేక మావిగాన్ పేరుతో ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.డైవర్ట్ పాలిటిక్స్ కు కేరాఫ్ జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. అమరావతి లో పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురి చేయడమే జగన్ లక్ష్యమని తెలిపారు. 2019 నుంచి 2024 దాకా జగన్ కి మావిగాన్ గుర్తురాలేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ మావిగాన్ అంటూ కొత్త మోసానికి తెరలేపేరని చెప్పారు. సోషల్ మీడియాలో పేటిఎం బ్యాచ్ తో అమరావతిపై దుష్ప్రచారం చేయిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలపై దాడులు అరికట్టేందుకు ఈగల్ టీమ్ పనిచేస్తుందని తెలిపారు. కడప జిల్లాలో జమ్మలమడుగు ట్రెండింగ్ గా మారుతుందని చెప్పారు. గండికోట, స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కొనసాగుతూ ఉందని పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో స్టీల్ ప్లాంట్ అందుబాటులో కి రానుందని తెలిపారు.జిల్లాలో పోలీస్, రెవెన్యూ వ్యవస్థ గాడిలో పడిందని చెప్పారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది రాజీనామా విషయంలో స్థానికంగా టిడిపి, బిజెపి మధ్య ఎలాంటి



గ్యాప్ లేదని పేర్కొన్నారు.బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యవహారం లో సీఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. త్వరలో అన్నీ సర్దుకుంటాయని చెప్పారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ పాల్గొన్నారు.

# హత్య చేసిన నిందుతుడు వెంకటేష్ ను వెంటనే శిక్షించాలి...

**- వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త**

కడప ఏప్రిల్. 13 కదిలించే వార్త

కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలు మేరకు సోమవారం కడప జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్ ని కలిసి విద్యార్థిని హత్య చేసిన నిందితుడు వెంకటేష్ ని వెంటనే శిక్షించాలని వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పసుపులేటి సాయి దత్త తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఖాజీపేట మండలం అగ్రహారంలో విద్యార్థిని కీర్తనపై జరిగిన అమానుష హత్యను వైస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఏపీ మోడల్ స్కూల్లో సెకండ్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థిని కీర్తనను, ఇంటిలో ఎవరూ లేని సమయంలో లోపలికి చొరబడి గొంతు కోసి కిరాతకంగా హత్య చేసిన నిందితుడు వెంకటేష్కీర్తన తల్లిదండ్రులు వ్యవసాయ పనుల కోసం బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరగడం గ్రామీణ ప్రాంతాల్లో భద్రత ఎంత దారుణ స్థితిలో ఉందో చూపిస్తుందన్నారు. గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధింపులు జరుగుతున్నట్లు వెలువడిన సమాచారం సమాజంలో పెరుగుతున్న వికృత మనస్తత్వానికి నిదర్శనమని,రక్తపు మడుగులో పడిన కూతురిని చూసిన తండ్రి రామకృష్ణ పరిస్థితి హృదయ విదారకానీ కలిచివేచిందాన్నారు.ఆసుపత్రికి తరలించే మార్గంలోనే కీర్తన మృతి చెందడం మరింత విషాదకరం. ఈ హత్యకు సంబంధించి కారుకులైన వెంకటేష్ అనే అంతకుండి వెంటనే ప్రభుత్వం శిక్షించాలని వైస్సార్సీపీ డిమాండ్ చేస్తుంది.ఈ మధ్యకాలంలోనే జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి దారుణ హత్యలు జరుగుతున్న ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిద్రలేచిమరణించిన విద్యార్థినికి కుటుంబానికి అండదండగా ఉండాలని ఇలాంటివి ఇక మీదట జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ని కలిసి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో



విద్యార్థి విభాగం నాయకులు కడప నగర విద్యార్థి విభాగం ఉపా అధ్యక్షులు జబ్బార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి, కడప నగర కాలేజీ కమిటీ అధ్యక్షులు నితీష్, విద్యార్థి నాయకులు శ్రావణి పాల్గొఅనారు.

# కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాల ఫీజుల దోపిడీ పై డిఇఓ నిర్లక్ష్యం...

**- ప్రభుత్వ నిభందనలు పాటించని స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి...**

**- డిఆర్ఓ మల్లికార్జుడుకి వినతి పత్రం ఇచ్చిన ఏఐబిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ నాయక్...**

కడప ఏప్రిల్. 13 కదిలించే వార్త

జిల్లాలోని కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ ఇష్టారాజ్యాంగా వ్యవహారిస్తున్న కడప జిల్లా డిఇఓ శంసుద్దీన్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐబిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ నాయక్ అన్నారు. సోమవారం కడప కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ లో డిఆర్ఓ మల్లిఖార్జునుడికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ లల్లో అడ్మిషన్స్ చేస్తూ డొనేషన్స్, స్కూల్ ఫీజులు, బస్సు చార్జెస్, యూనిఫామ్, పుస్తకాల పేరుతో అక్రమంగా కోట్ల రూపాయలు విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ విద్యను వ్యాపారం చేస్తూ యాద్యేచ్ఛగా అడ్మిషన్స్ చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంకా2026-27 విద్యా సంవత్సరం మొదలవక మునుపే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్ చేస్తున్నారు. ఇప్పటి నుంచే డొనేషన్స్ పేరుతో 15 వేల రూపాయల నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వం పేద మధ్య తరగతి విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని, ప్రభుత్వమే ఫీజు చెల్లించేలుగా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ కు ఆదేశాలు వున్నా కూడా ఏ ఒక్క పాఠశాల పాటించాడం లేదు. ముఖ్యంగా జిల్లాలోని నారాయణ, చైతన్య, భీరం శ్రీధర్ రెడ్డి, ఎడిఫై, జీవన్ జ్యోతి లాంటి స్కూల్స్ కోట్ల రూపాయల విద్యా వ్యాపారం



చేస్తున్నాయి. అదేవిధంగా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ ఆవరణలల్లో హాస్టల్ నిర్వహించ కూడదని ప్రభుత్వ నిభందన వున్నా కూడా పాటించడం లేదు, అదేవిదంగా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ లల్లో ఆట స్థలం, మౌలిక వసతులు, త్రాగు నీరు వంటివి లేవు. వీటిపైన కడప జిల్లా విద్యాశాఖ అధికారి షాంసుద్దీన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. డిఇఓ పైన చర్యలు తీసుకుని, కార్పొరేట్, ప్రయివేట్ విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మల్లేష్, వీరంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోంది

**- తీర ప్రాంత మత్స్యకార గ్రామాల మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రామం నిర్వహణ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 13 ఏప్రిల్

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామాల మత్స్యకారుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, అటవీ శాఖ అధికారి సాయి బాబ,లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్. సోమవారం మధ్యాహ్నం .. తీర ప్రాంత మత్స్యకార గ్రామాల మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రామం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మత్స్య కారులకు శాశ్వత పరిష్కారం కొరకు 4 బోట్లను గస్తీ కొరకు మంజూరు చేయడం జరిగినది. అందులో 2 బోట్లు - నెల్లూరు, 1 బోటు తిరుపతి, 1బోటు ప్రకాశం మత్స్య కారులు కోరుకునే విధంగా 800 నూ ఇంజనుతో త్వరలో అందించుటకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఇతర రాష్ట్రాల అక్రమంగా నుంచి వచ్చే బోట్లను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు 24 గంటల గస్తీ విధానం అమలు చేస్తూ, ఉదయం, మధ్యాహ్నం, రాత్రి షిఫ్టుల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. మెరైన్ పోలీసులతో సమన్వయం చేసుకుని లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, బైనాక్యులర్స్ వంటి అవసరమైన సామగ్రి అందజేస్తామన్నారు. మెరైన్ పోలీసులకు సుమారు రూ.25 లక్షల నిధులు మంజూరు చేసి, అవసరమైన పరికరాలు కొనుగోలు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే కొత్త బోట్లు కూడా త్వరలోనే అందుబాటు లోకి తీసుకువస్తామన్నారు.జువ్వలదిన్నె ప్రాంతంలో చిన్న జెట్టీ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వానికి నివేదించి, త్వరితగతిన చర్యలు చేపడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బోట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విధంగా నిరంతర పర్యవేక్షణతో వారి ప్రవేశాన్ని పూర్తిగా అడ్డుకుంటామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఫిషరీస్, ఫారెస్ట్ శాఖలు గ్రామస్థులతో సమన్వయం చేసుకుని వారి సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మత్స్యకారుల ఆదాయం దెబ్బతినకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్.పి. సుబ్బరాయుడు మాట్లాడుతూ.... మత్స్యకారుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతినిధులను తీసుకుని, మత్స్యకారులు, ఫిషరీస్ శాఖ, మెరైన్ పోలీస్ కలిసి ఒక సమన్వయ వ్యవస్థగా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చిన వెంటనే స్పందించే విధంగా ఈ కమిటీలు పనిచేస్తాయని, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పటిష్టమైన పెట్రోలింగ్ వ్యవస్థను అమలు చేయడానికి అవసరమైన అన్ని సూచనలు నమోదు చేసుకున్నామన్నారు. త్వరలోనే 800 హెచ్పీ సామర్థ్యం కలిగిన స్టీల్ బోట్ను ఏర్పాటు చేసి, 24/7 విధానంలో డ్రైవర్, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మెరైన్ పోలీస్, సంబంధిత శాఖల సిబ్బంది నిరంతరం బోటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సాగర మిత్రలు లేదా ఔట్సోర్సింగ్ సిబ్బందిని కూడా వినియోగిస్తామన్నారు. బోట్లలో సైరన్, బైనాక్యులర్స్, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ వంటి అన్ని భద్రతా పరికరాలను ఏర్పాటు చేస్తామని, అదనంగా చిన్న బోట్లు కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం కృష్ణపట్నం నుండి కార్యకలాపాలు నిర్వహించడం వల్ల సమయం ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో, సమీప ప్రాంతంలో కొత్త జెట్టీ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మెరైన్ పోలీస్ విభాగాన్ని మరింత




బలోపేతం చేయడానికి కొత్త బోట్లు మరియు అవసరమైన పరికరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మీ గ్రామ ప్రతినిధులు వెంటనే మెరైన్ పోలీస్, పోలీస్, రెవెన్యూ, ఫిషరీస్ శాఖలకు సమాచారం అందిస్తే, అధికారులు తక్షణమే స్పందించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మత్స్యకారులు తమకు సమస్యలు తలెత్తి నప్పుడు అధికారులకు సమాచారం చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి, డిఎస్పీ లు, అటవీ శాఖ అధికారులు, మత్స్య శాఖ అధికారి రాజేష్, రమణ,సంబందిత అధికారులు, మత్స్యకార గ్రామాల కాపు రైతులు పాల్గొన్నారు.

# తమకు రక్షణ కల్పించాలి

**- ప్రేమ జంట..**



కడప ఏప్రిల్ 13 కదిలించే వార్త

ప్రేమ వివాహం పై మా కుటుంబాల నుంచి ప్రాణహాని ఉందని యువకుడు సుమంత్ స్రవంతి నాకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూ చాపాడు మండలం యువకుడు సుమంత నెరవాడ గ్రామం, యువతి స్రవంతి ది లచ్చింపేట గ్రామం ప్రేమ వివాహం చేసుకున్నారన్నారు.ఆ ఇద్దరూ మేజర్లు కావడంతో స్వచ్ఛందంగారాయచోటి బైపాస్ రామాలయంలో సింపుల్గా వివాహం చేసుకున్నామన్నారు.మా కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని ప్రేమ జంట తమకు రక్షణ కల్పించాలన అనంతరం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు.ప్రేమ వివాహంపై కుటుంబాల నుంచి వ్యతిరేకత ఉన్నట్లు సమాచారం భద్రత కల్పించాలని పోలీసులకు ప్రేమ జంట కోరారు.

# భక్తిశ్రద్ధలతో కబీర్ దాస్ చరిత పఠనం



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 13

సింహాద్రిపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిఆలయం లో సోమవారం భక్తిశ్రద్ధలతో శ్రీ కబీర్ దాస్ చరితం పఠనం నిర్వ హించారు. ఈ ఏడాది ఉగాది పర్వ దినం నాడు కబీరుదాసు చరితం ప్రారంభించి నేటికీ 25 రోజులు కొనసాగడం మంచి పరిణామమని, గతం లో మహాభాగవతం భారతం పఠనం దాతల సహాయ సహకారలతో ఈ కార్యక్రమం విజయ వంతంగా కొనసాగడం జరిగిందని. ఈకార్య క్రమంలో ప్రతి రోజు మహిళలు పురుషులు భక్తి శ్రద్ధ లతో శ్రవణం పఠనం లో పాల్గొంటున్నారని, ప్రతి నెల స్వాతి నక్షత్ర పూజల నిర్వహణ అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సూర్య నారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకునికి బీటెక్ రవి పరామర్శ



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 13

పులివెందుల నియోజకవర్గం తుమ్మలపల్లి గ్రామ తెదేపా సీనియర్ నాయకులు గోవిందరెడ్డిని పులివెందుల టీడీపీ ఇన్ఛార్జ్ బీటెక్ రవి సోమవారం పరామర్శించారు. వివరాలలోకి వెళితే ఇటీవల అనారోగ్య కారణంతో స్టంట్ వేయించుకున్న గోవిందరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,పులివెందుల మండల వైస్ ఎంపిపి, ఎంపిటిసి విశ్వనాథ రెడ్డి,పార్నపల్లె ధన ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు.

**- కమిషనర్ ఎన్. మౌర్య.**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 13 ఏప్రిల్ తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 18 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఇందిరా మైదానం వద్ద టెంకాయల వ్యాపారం చేస్తూ వ్యర్థాలు అక్కడే వేయడంతో దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, గాజువీధిలోని మా ఇంటి గోడను పగలగొట్టి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, లక్ష్మీపురం వద్ద విద్యుత్ తీగలమీద చెట్టు కొమ్మలు పడి ప్రమాదకరంగా ఉంది పరిస్కరించాలని, అక్కారం పల్లి వద్ద పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని, లక్ష్మీపురం కూడలి అన్నపూర్ణ హోటల్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, హీరోహోండా షోరూం వద్ద రోడ్డు బాగుచేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద చెట్లు ఎక్కువగా ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు,శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 16 నుండి ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు నిర్వహించాలి.

**- కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 13 ఏప్రిల్

తిరుపతి కమిషనర్ కార్యాలయంలో ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు దక్కించుకున్న అందరూ ఈ నెల 16నుండి దుకాణాలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారికి సోమవారం సాయంత్రం కమిషనర్ తాళాలు అందించి దుకాణాల నిర్వహణ నియమాలను తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ నందు దుకాణాలు పొందిన అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు. మీకు కేటాయించిన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. 24గంటలు సిసి కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 380 అర్జీలు

**- ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 13 ఏప్రిల్**

తిరుపతిలో కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్. రోజ్ మాండ్, అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ -226, పంచాయతీరాజ్ -26, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్- 15, పేదరిక నిర్మూలన సొసైటీ- 24, హోమ్ -16, సర్వే శాఖ- 6, డిజేబుల్ వెల్ఫేర్- 2, పాఠశాల విద్యాశాఖ- 8, ఎస్సీ కార్పొరేషన్ -1, నీటి వనరుల శాఖ- 4, హౌసింగ్ -3, విద్యుత్ శాఖ- 8, కుటుంబ సంక్షేమ శాఖ- 3, స్కిల్ డెవలప్మెంట్- 2, తుడా -1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్- 4, సివిల్ సప్లైస్- 2, ఆర్టీసీ -1, రూరల్ డెవలప్మెంట్ -5, గనుల మరియు భూగర్భ శాఖ -1, ఎంప్లాయి మెంట్ -2, ఆర్ అండ్ బి -1 ఫుడ్ సేఫ్టీ -1, సాంఘిక సంక్షేమ శాఖ -1 టిడ్కో- 1, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్- 3, ఇంటర్మీడియట్ విద్యాశాఖ- 2, ఎస్టీ కార్పొరేషన్ -1 టూరిజం- 1, జాతీయ రహదారులు -1, చేనేత మరియు జౌళి- 1 గిరిజన సంక్షేమ శాఖ- 1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్- 3, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు -1 దేవాదాయ శాఖ -1 రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్- 1 మొత్తం 380 అర్జీలు రావడం జరిగిందని, పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఇసుక, సిలికా,క్వార్జ్ దోపిడీ ఆపాలి.

**- అమరావతి మరో కర్నూలు అవుతుంది.**

**- కలెక్టరేట్ వద్ద కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆధ్వర్యంలో ధర్నా.**




**తిరుపతి రూరల్ కదిలించే వార్త 13 ఏప్రిల్**

తిరుపతిలో కలెక్టరేట్ దగ్గర పార్లమెంట్ పరిధిలో ఉన్న సత్యవేడు, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో ఉన్న సహజ వనరులను దోపిడీ చేసి, దినానికి రూ. 300 కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు.బు సోమవారం తిరుపతి కలెక్టరేట్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. గత ఆరు నెలల కాలంలో ఒక్క సత్యవేడు నియోజకవర్గంలోనే ప్రభుత్వ అనుమతితో 50 వేల టిప్పర్లు ఇసుక బయటి రాష్ట్రాలకు తరలించారని తెలిపారు. ఒక్క టిప్పర్ ఇసుక రూ. 20 వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. దినానికి 100 కోట్ల రూపాయలు అవినీతి ఒక్క సత్యవేడు నియోజకవర్గంలోనే జరుగుతోందన్నారుఇసుక తరలింపుకు పర్మిషన్లు ఇచ్చింది ఎవరు? ఎంత ముడుపులు తీసుకుంటున్నారో పేర్లతో సహా మాకు తెలుసన్నారు. వారి పేర్లను సమయం వచ్చినప్పుడు బయటపెట్టక తప్పదని హెచ్చరించారు.గూడూరు దగ్గర సిలికా వుందన్నారు. కిలో సిలికా రూ. 500/ అమ్ముకుంటున్నారన్నారు. ప్రతి రోజూ 100 కోట్ల రూపాయలు విలువైన సిలికా తరలిస్తున్నారని చెప్పారు. అలాగే వెంకటగిరి దగ్గర సైదాపురంలో క్వార్జ్ గనులు ఉన్నాయని, కిలో రూ.300/ ధర పలుకుతోందన్నారు. ప్రతి దినం వందల ట్రక్కుల లో సహజ వనరులను తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి రోజూ తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల్లో 300 కోట్ల రూపాయలు అవినీతి జరుగుతోందని, ఈ అవినీతి, అక్రమాలు ముఖ్యమంత్రికి తెలిసి జరుగుతోందా? లేక తెలియడం లేదా అని చింతామోహన్ ప్రశ్నించారు. సహజ వనరుల దోపిడీ అరికట్టకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. రాజధాని.రాయలసీమలో పుట్టిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇరువురూ, రాయలసీమ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. గే చంద్రబాబు అమరావతి అంటే, జగన్ మచిలీపట్నం అంటున్నారని తెలిపారు. రాజధాని విషయంలో రాయలసీమకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతి కట్టినా, మరో కర్నూలు అవుతుందని స్పష్టం చేశారు. తిరుపతి రాజధాని అవుతుందని, దీన్ని ఎవరూ ఆపలేరని చింతామోహన్ మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, గోపాల్ యాదవ్, శాంతి యాదవ్, తేజోవతి, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్మకు కృతజ్ఞతలు తెలియజేసిన మంత్రిశ్రీ నారా లోకేష్ బాబు

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కూటమి ఎంపీల బృందం

**చిత్తూరు కదిలించే వార్త 13 ఏప్రిల్**

చిత్తూరులో ఢిల్లీఅమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు ఆమోదముద్ర వేసినందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కూటమి ఎంపీల బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ భేటీలో, రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ, అమరావతి విశిష్టతను వివరించే బుక్లెట్ను మంత్రి లోకేష్ సమర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..రాష్ట్రపతి ద్రౌపది ముర్మను సోమవారం ఉదయం మంత్రి నారా లోకేష్ బాబు కూటమి ఎంపీల బృందం కలసి, అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో చివరి చట్టపరమైన అడుగుకు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. రాష్ట్రపతి ముర్మను కలిసిన వారిలో కేంద్ర మంత్రి డి.శ్రీనివాస వర్మ పలువురు తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎంపీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్మ, సీఎం శ్రీ చంద్రబాబు విజన్ను, రాజధాని అమరావతి కోసం భూములను ఇచ్చిన రైతులను (33 వేల ఎకరాలు) అభినందించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని రాష్ట్రపతి ముర్మను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు క కోరినట్లు ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు వెల్లడించారు.



# అనంతపురంలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

**- ఏఎల్ఈఏపీ ప్రతినిధులను కోరిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- హైదరాబాదులో ఏ.ఎల్.ఈ.ఏ.పీ ఛైర్మన్ రమాదేవిని కలిసిన ఎమ్మెల్యే**

**- అనంతపురంలో పరిశ్రమల ఏర్పాటుకు తగిన పరిస్థితులు ఉన్నాయన్న ఎమ్మెల్యే**

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 13** :అనంతపురం నగరంలో పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసోసియేన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్యూనర్ ఆఫ్ ఇండియా(ఆలీప్) ప్రతినిధులను విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఏ.ఎల్.ఈ.ఏ.పీ కార్యాలయానికి ఎమ్మెల్యే దగ్గుపాటి వెళ్లారు. అక్కడ సంస్థ చైర్మన్ రమాదేవిని కలిసి అనంతపురం జిల్లాలో పరిస్థితుల గురించి వివరించారు. అనంతపురం నగరంలో చాలామంది మహిళలు పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నారని.. అక్కడ ఆశించిన మేర పరిశ్రమలో లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎవరైనా మహిళా పారిశ్రామికవేత్తలు ఉంటే కచ్చితంగా తమ వంతు సహకారం అందిస్తామని... మీరు వారిని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అనంతపురంలో ఇటీవల ఎంఎస్ఎంఈ పార్కును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పరంగా సహకారం ఉంటుందన్నారు. మీ సంస్థ పరంగా మహిళా పరిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై ఛైర్మన్ రమాదేవి సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా అనంతపురంలో పరిశ్రమలు ఏర్పాటయ్యే విధంగా తమవంతుగా సహకరిస్తామన్నారు.



ఆదేవిధంగా అనంతపురంలో పారిశ్రామికవేత్తలకు తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికి సహాయ సహకారాలు అందిస్తామని రమాదేవి తెలిపారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై నాటక రూపంలో అవగాహన సింహాద్రిపురం ఎస్సై నాయక్



సింహాద్రిపురం క్రైమ్ కదిలించే వార్త ఏప్రిల్ 13



సింహాద్రిపురం మండలం బిదినంచెర్ల గ్రామంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో కళా జాగృతి కార్యక్ర మంను సింహాద్రిపురం ఎస్ఐ డాక్టర్ నాయక్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఫ్యాక్షన్ గురించి మరియు సైబర్ క్రైమ్ నేరాల గురించి వివిధ నాటకంలో రూపంలో అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా ఎస్సై నాయక్ మాట్లాడుతూసైబర్ నేరాలపై అవగాహన అవసరమని సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూ డదన్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేస్తూ సూచించారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం పోలీసుల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీరి ముసుగులో రాయదుర్గం నివేదిస్తున్న మట్కా మహమ్మారి.!?

**- ఏండ్ల నుంచి మట్కా నిర్వాహణ... ప్రశ్నార్థకంగా పోలీసులు.**

**- పుష్ప సినిమా తరహాలో మట్కా నిర్వహిస్తున్న లోకయ్య కుటుంబం.**




అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 13 :



స్థానిక రాయదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్.బి వంక గ్రామంలో లోకయ్య నాయక్ మట్కా నిర్వహణ పై పత్రికా మాధ్యమాలలో కథనాలు వెలువడగా వాటికి స్పందించిన పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. అయినా అక్కడితో లోకయ్య నాయక్ పరివర్తన చెందక మట్కా ను మరింత విజృంభించారు. వివరాలు ఇలా.. ఆర్.బి వంక తండాకు చెందిన లోకయ్య నాయక్ నిరుపేద కుటుంబం నుండి చెమటోర్చి కష్టపడకుండా సులువుగా డబ్బు సంపాదించడం ఎలా అని మట్కా పేకాటకు అలవాటు పడి పోలీసులు ఎంత కట్టుదిట్టం చేసిన ఏళ్ల నుంచి అసాంఘిక కార్యకలాపాలైన మట్కా పేకాటతోనే అందలమెక్కాడు. వీరి వద్ద మట్కారాయించిన అమాయకులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నట్లు కూడా తెలిసింది. ఇటీవలే లోకయ్య నాయక్ మట్కా నిర్వహణ పై పత్రికా మాధ్యమాలలో వార్తా కథనాలు వెలువడగా వాటికి స్పందించిన పోలీసులు అతని నివాసాల వద్ద దాడులు చేసి ఒక మొబైల్ ఫోన్ సీట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయినను అతడు పరివర్తన చెందక ఊరిలో చుట్టుపక్కల వ్యక్తుల పై మా మక్కా నిర్వాహణ గుట్టు ఎవరైనా బహిర్గతం చేస్తే వారి మీదే తిరిగి కేసులు పెడతామని, మీరు ఇంటి చుట్టుపక్కల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తూ బెదిరింపులకు దిగుతూ.. పగలంతా భార్య హేమి భాయి, తన చివరి కుమార్తె మౌనిక రాయదుర్గం, రాయదుర్గం చుట్టుపక్కల ప్రాంతాల వారు ఓ వాట్సాప్ నంబర్ కు మట్కా నంబర్ ను పంపి, ఆ నంబరుకు ఎంత డబ్బు లు కట్టాలని చెబుతారు. అలా మట్కా రాయించిన అమాయక నిరుపేద ప్రజలు, యువతతో లోకయ్య నాయక్ రాయదుర్గం పట్టణంలో తిరిగి వారానికి ఒకసారి, రెండుసార్లు వసూళ్లు చేస్తున్నారు. వీరి మట్కా నిర్వాహణకు చెక్ పడేది ఎలా అంటే ఇంట్లో స్త్రీలు మట్కా రాస్తే పట్టుబడేది ఎప్పుడు, లోకయ్య నాయక్ పట్టణంలో తిరిగి వసూలు చేస్తే పసిగట్టడం అసాధ్యమని ప్రగల్భాలు పలుకుతూ... పోలీసులకు సైతం మామూలు ఇస్తున్నట్లు వారే చెబుతున్న ఆధారాలు పత్రిక వద్ద ఉండనే ఉన్నాయి. అందుకు ఉదాహరణగా రాయదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ లో లోకయ్య నాయక్ కు కీర్తి ప్రతిష్టలకు కొదవలేని కొన్ని సంఘటనలతో నిజమేనని చెప్పవచ్చు. తాజాగా కేసు నమోదు చేసిన వాటికి మునుపు ఇతనిపై పోలీసులు ఎన్నో పెట్టి కేసులు పెట్టినట్లు తెలిసింది. ఇతని ఏండ్ల మట్కా నిర్వాహణలో తాజాగా ఒక్క కేసు మాత్రమే నమోదు చేశారని మట్కా నిర్వాహకుడు మండిపడుతున్నాడు. ఈ తంతు అంతా జరిగినప్పటికీ ఇప్పటికీ కూడా ఇంట్లో స్త్రీలు మట్కా రాస్తుంటే, లోకయ్య నాయక్ వసూలు చేయడంలో బిజీబిజీగా ఉంటున్నాడు. మరి వీరి పై పక్కా ఆధారాలతో స్థానిక సీఐ మొదలు రాష్ట్ర పోలీసు బాస్ వరకు మేధావులు లేఖలు పంపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం నెలకొంది.

## ప్రాణాలకు పునర్జన్మనిచ్చిన మంత్రి సేవలు -- కృతజ్ఞతలతో కుటుంబం

**- సత్య కుమార్ యాదవ్ ని కలిసి ధన్యవాదాలు తెలిపిన చరణ్ కుమార్ కుటుంబం**

**- సంక్షోభంలో సహాయక హస్తం -- మంత్రి కి కుటుంబం కృతజ్ఞతలు**

**- సేవే లక్ష్యం -- మంత్రి చొరవతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ యువకుడు**





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 13:--

రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్య కుమార్ యాదవ్ సేవలు మరోసారి ప్రజల ప్రశంసలు పొందుతున్నాయి. ప్రజల పట్ల బాధ్యత, మానవతా దృక్పథం, తక్షణ స్పందన -- ఈ మూడు లక్షణాలతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. కదిరి పట్టణానికి చెందిన ఎం. చరణ్ కుమార్ ఇటీవల గుండె సమస్యతో తీవ్రంగా బాధపడుతున్న సమయంలో, మంత్రి చొరవతో హార్ట్ ట్రాన్స్ప్లాంటేషన్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యి, ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్నారు. ఈ సందర్భంగా, చరణ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయానికి వచ్చి మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ స్పందనతో సహాయం చేసి తమ కుమారుడికి కొత్త జీవితం ప్రసాదించినందుకు కుటుంబ సభ్యులు భావోద్వేగంతో మంత్రి ని అభినందించారు. మా కుమారుడికి పునర్జన్మనిచ్చిన దేవుడు మీరు... మీ సహాయం జీవితాంతం మర్చిపోలేం అంటూ చరణ్ కుమార్ తల్లిదండ్రులు మంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి మానవతా దృక్పథం మరియు వేగవంతమైన చర్యల వల్లే ఈ రోజు తమ కుమారుడు సురక్షితంగా ఉన్నాడని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ప్రజల ప్రాణాలను కాపాడటం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యమని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తమ కార్యాలయం ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## PGRS కు వచ్చే ప్రతీ పిటీషన్ ను విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**

**- జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 169 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 13 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు (PGRS) వచ్చే ప్రతీ పిటీషన్ ను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ 169 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఇస్కాన్ వారి సౌజన్యంతో పిటీషనర్లు, వారి వెంట వచ్చిన సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు పెద్దపీట

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ, భద్రతలపై పోలీసుల అవగాహన కార్యక్రమాలు**

**- స్త్రీరక్ష, శక్తి యాప్ ల సేవలు వినియోగించుకుని క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలను తగ్గిద్దామని పిలుపు**




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 13 : మీ సమస్యలను పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా మీ సమస్యలను నెమ్మదిగా ఇంటి నుండే పరిష్కరించుకునేందుకు https://abhaya.ananthapuramupolice.com/stree-raksha/కు పంపవచ్చు. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మహిళలకు నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి వంటి విషయాలను వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ యాప్‌ల ద్వారా అత్యవసర సమయంలో వేగంగా పోలీసులకు సమాచారం చేరవేయవచ్చని వివరించారు. “స్త్రీరక్ష పోర్టల్”లిలిలో నమోదు చేసిన ఫిర్యాదులు వెంటనే జిల్లా ఎస్పీ కి చేరడం మాత్రమే కాకుండా, సంబంధిత సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత పోలీసు అధికారులకు కూడా తక్షణమే సమాచారం చేరుతుంది. దీంతో సమస్యలపై పోలీసులు వేగంగా స్పందించి, నిర్ధిష్ట సమయంలో పరిష్కారం అందించే అవకాశం లభిస్తోంది. ఇది మహిళలకు మరింత నమ్మకం,భద్రతాభావాన్ని కలిగిస్తోందని... ఈ సేవలు తప్పకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, హక్కులు, మరియు పోలీసు శాఖ అందిస్తున్న ప్రత్యేక సేవలపై కూడా స్పష్టమైన సమాచారం అందించారు. మహిళలపై జరిగే వివిధ రకాల నేరాలను గుర్తించడం, వాటిని వెంటనే నివేదించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల దృష్ట్యా, సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, కాల్స్, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఇక గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కట్టడి చేయడానికి ప్రజల సహకారం అవసరమని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ తరహా సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాలు మరియు ప్రజా ప్రదేశాలలో నిర్వహించారు. మహిళలతో పాటు యువత, విద్యార్థులు, సాధారణ ప్రజలు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని పోలీసు శాఖకు సహకరించారు.

## కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

**- గోపీగంజ్ టోల్ గేట్ సమీపంలో రోడ్డు ప్రక్కన వంట చేసుకుంటుండగా దూసుకొచ్చిన టిప్పర్**

**- మందికి గాయాలు.. ఆస్పత్రిలో చికిత్సలు**

**- వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో మాట్లాడి స్వస్థలానికి చేరేలా చర్యలు**



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 13 :

కాశీ యాత్రకు వెళ్లిన ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి.. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామస్తులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపిగంజ్ టోల్గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు చాలా దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి బస్సును ఢీకొంది. బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ



ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు సునీత తెలిపారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి! : అనంత






అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 13 :ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం వైఫ్యలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్సార్ సీపీ శ్రేణులకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ పదవులు దక్కిన పలువురు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞ తలు తెలియజేశారు. సందర్భంగా అనంత మాట్లాడుతూ.. సమష్టిగా పని చేస్తూ పార్టీను మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చెప్పారు. వైయస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, రజక విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, పబ్లిసిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ధర్మవరం లో ఉచిత కంటి శిబిరం... వందలాది మందికి వెలుగు ఆశలు

**- రోజురోజుకు పెరుగుతున్న స్పందన -- విజయవంతంగా సాగుతున్న నేత్ర శిబిరం**

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ప్రజల ఆరోగ్యానికి బలమైన అడుగులు**

**- ధర్మవరం లో కంటి వెలుగుల విప్లవం -- మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఆరోగ్య సేవలకు కొత్త దిశ**

**- శంకర నేత్రాలయ సేవలతో ధర్మవరం ప్రజలకు కంటి వెలుగు**





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 13:-- ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సేవలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, చేపడుతున్న చర్యలు స్థిరమైన ఫలితాలను అందిస్తున్నాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ముఖ్యంగా కంటి ఆరోగ్య రంగంలో తీసుకున్న వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తిస్తున్నాయి. మంత్రి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (Sankara Nethralaya -- USA) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (వీజూఖ) ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరం ఆరోవ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. ప్రతి రోజూ పెరుగుతున్న స్పందన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంత ఉపయోగకరంగా మారిందో స్పష్టంగా తెలియజేస్తోంది. గత నాలుగు, ఐదు రోజుల నుండి వహిస్తున్న పరీక్షల్లో కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైన రోగుల్లో ఇప్పటికే 30 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగులు త్వరగా కోలుకుంటూ, తమ సాధారణ జీవనశైలికి తిరిగి చేరుకుంటున్నట్లు సమాచారం. ఆరోవ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 104 మంది రోగులు పాల్గొనగా, అందులో 27 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ ఎంపికైన రోగులకు ఈనెల 16వ తేదీ వరకు పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించబడనున్నాయి. అదనంగా, క్లిష్టమైన కంటి సమస్యలతో బాధపడుతున్న 17 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ కార్యక్రమం ద్వారా కంటి వెలుగు కోల్పోయే ప్రమాదంలో ఉన్న పలువురు పేద, మధ్యతరగతి ప్రజలకు నూతన ఆశలు కలుగుతున్నాయి. ఆధునిక సాంకేతికతతో కూడిన మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకే నిపుణుల వైద్యం అందుబాటులోకి రావడం విశేషంగా నిలిచింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ద్వారాల వద్దకు తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న ఈ చర్యలు ఆరోగ్య రంగంలో ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెడుతున్నాయి. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటుకు ఈ శిబిరం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.


## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ

**- దేశసేవే నిజమైన నివాళి -- వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్**

**- మన ఊరు -- మన జెండా లో ధర్మవరం ముందంజ -- కార్యకర్తలకు మంత్రి అభినందనలు**

**- ఐదు మండలాల బీజేపీ నాయకులతో మంత్రి సమీక్ష సమావేశం**





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 13:-- ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఘనంగా ఆవిష్కరించి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశానికి అంకితభావంతో సేవలందించిన మహానేత అటల్ బిహారీ వాజపేయి ఆశయాలు, ఆయన నాయకత్వం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వాజపేయి చూపిన సుస్పష్టమైన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి కృషి చేయడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గం బీజేపీ పార్టీకి చెందిన ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యక్రమాల పై దిశానిర్దేశం చేశారు. ఇటీవల నిర్వహించిన మన ఊరు -- మన జెండా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్మవరం ముందంజలో నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల బాధ్యతల నిమిత్తం కేరళలో ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం ప్రతి కార్యకర్త ప్రధాన లక్ష్యంగా ఉండాలని, నిరంతరం సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మంత్రి సూచించారు. ప్రజలతో స్నేహభావంతో మెలుగుతూ వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు.

## కదిరి గేట్ ROB పనులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యక్ష పరిశీలన

**- కదిరి గేట్ వద్ద ROB నిర్మాణానికి వేగం -- పనులను స్వయంగా పరిశీలించిన మంత్రి సత్యకుమార్**

**- పనుల్లో నాణ్యత, వేగం రెండూ కీలకం -- మంత్రి సత్యకుమార్ దిశానిర్దేశం**

**- గడువులోపే పూర్తి చేయాలి -- ROB పనులపై మంత్రి సత్యకుమార్ స్పష్టమైన సూచనలు**





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 13:-- ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా కదిరి గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుత నిర్మాణ పరిస్థితులు, పనుల పురోగతి మరియు ఎదురవుతున్న సవాళ్లపై అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో మంత్రి సమగ్రంగా చర్చించారు. పనులు ఎలా కొనసాగుతున్నాయో వివరంగా తెలుసుకుంటూ, నిర్మాణంలో ఎక్కడా రాజీపడకుండా నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి దశలో కూడా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన నిర్మాణం జరగాలని మంత్రి సూచించారు. ప్రజలకు ముఖ్యమైన రవాణా సౌకర్యంగా నిలిచే ఈ వారధి నిర్మాణం ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేయడంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా తగ్గించడానికి ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజల ప్రయాణం సులభతరం కావడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది. అందుకే పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయడం అత్యంత ముఖ్యం అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక దృష్టి ఫలితంగా ఇలాంటి కీలక మౌలిక సదుపాయాలు రూపుదిద్దుకుంటున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.

